విశాలాంధ్ర

→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

జర్నలిస్టులకు డైరీలు, క్యాలెండర్‌ల పంపిణీ

విశాలాంధ్ర - గాజువాక: ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ పత్రికా రంగంలో సేవలందిస్తున్న జర్నలిస్టులకు సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు ఏ.జె స్టాలిన్ 2023 డైరీలు, క్యాలెండర్, స్వీట్స్‌ను శనివారం పంపిణీ చేశారు. గాజువాక చైతన్య నగర్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో స్టాలిన్ మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజల సమస్యలను వెలికి తీసి ప్రభుత్వాల దృష్టికి తీసుకు వెళ్ళడం శుభ పరిణామం అని అన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు 2023 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజక వర్గం సీపీఐ సమితి సభ్యులు అప్పారి విష్ణుమూర్తి పాల్గొన్నారు.

కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ లాబరేటరీ ప్రారంభం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్ర విశ్వవిద్యాలయ ఆచార్యులు ప్రయోగశాలలను స్థాపించి, అభివృద్ధి చేసే విధంగా కృషిచేయాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శనివారం ఉదయం ఏయూ ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగంలో నూతనంగా అభివృద్ధి చేసిన సాఫ్ట్‌వేర్ లాబరేటరీని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆచార్యులతో భేటీ అయ్యారు. కంప్యూటర్ రంగంలో వర్తమాన పరిశోధన రంగాలపై విభాగంలో ఐదారు పరిశోధన కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ఆచార్య కె.వెంకట రావు, ఐటి విభాగాధిపతి ఆచార్య కుంజం నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

డిపాజిట్లపై అధిక వడ్డీ

విశాలాంధ్ర - కె.కోటపాడు: బ్యాంకు ఖాతాదారులు చేసే పొదుపు డిపాజిట్ లపై ఎనిమిది శాతం వడ్డీ చెల్లిస్తామని ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ ఉదయ కిరణ్ తెలిపారు. శనివారం చౌడువాడ ఏపీజీవీబీ ఆవరణలో ఏర్పాటు చేసిన ఖాతాదారుల సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం చౌడువాడ బ్యాంకు 50 కోట్ల టర్నోవర్‌తో ముందుందని అన్నారు. ఈ బ్యాంకు పరిధిలో 21 కోట్ల రూపాయలు రుణాలు అందించామని, 29 కోట్ల రూపాయల వరకు డిపాజిట్లు సేకరించామని అన్నారు. సక్రమంగా రుణాలు చెల్లించిన వారికి జీరో వడ్డీ వర్తిస్తుందని అన్నారు. అంతకుముందు ప్రధానమంత్రి బీమా యోజన పథకంలో గ్రామానికి చెందిన ఐదుగురు నామినిలకు 2 లక్షల రూపాయల చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ సురేష్, బ్యాంక్ మేనేజర్ శ్రావణ బాబు, సర్పంచ్ దాడి ఎరుకు నాయుడు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు రొంగలి సూర్యనారా యణ, దాట్ల శివాజీ, ఏటుకూరు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - పరవాడ: భీమవరంలో జనవరి 2,3,4 తేదీల్లో జరిగే సీఐటీయూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్పు చేసి కార్మికులను యాజమాన్యానికి బానిసలుగా అప్పగించే చట్టాలకు వ్యతిరేకంగా పోరాడేందుకు ఈ మహాసభ ద్వారా సమరాన్ని పూరించబోతున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను ఈ మహాసభ చర్చించబోతుందని గని శెట్టి తెలిపారు. భవన నిర్మాణం ముఠా ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాల అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అప్పారావు పి.పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ ఉద్యమానికి ఐద్వా మద్దతు

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: ఐద్వా విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ పరిరక్షణకై జరుగుతున్న ఉద్యమా నికి మద్దతు తెలియజేస్తూ ఐద్వా విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కూర్మనపాలెం జంక్షన్ ముస్తాఫా జంక్షన్ నుండి నిరసన చేపట్టారు. ఐద్వా ఆలిండియా మహాసభలు కేరళ రాష్ట్రం తిరువనంతపురంలో జరుగుతున్న మహాసభకు స్టీల్ పోరాట జ్యోతిని ఈ శిబిరం వద్ద ప్రజ్వలన చేయడం జరిగింది. ఈ జ్యోతిని తిరునంతపురం తీసుకువెళ్లడం జరుగుతుంది. ఐద్వా జాతీయ కోశాధికారి యస్.పుణ్యవతి మాట్లాడుతూ విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు నినాదంతో ఉద్యమం చేపడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభావతి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.పద్మ, వై.సత్యవతి, స్టీల్ జోన్ అధ్యక్ష, కార్యదర్శులు కె.వరలక్ష్మి, కె.వేణు తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎస్‌ఎల్ రిటైర్డ్ ఉద్యోగులకు సెలవు వేతనం చెల్లించాలి

విశాలాంధ్ర - మల్కాపురం: హిందుస్థాన్ షిప్ యార్డ్ లిమిటెడ్ రిటైర్డ్ ఉద్యోగుల 2020- 21 సెలవు వేతనం యాజమాన్యం చెల్లించాలని నిరసన చేపట్టారు. శనివారం స్థానిక మల్కాపురం సిపిఐ గ్రామ మండల వద్ద ఉద్యోగుల సమావేశాన్ని సీనియర్ నాయకులు రిటైర్డ్ ఉద్యోగి బగ్గం సత్యానందరావు అధ్యక్షత వహించి మాట్లాడారు. సంక్రాంతిలోపు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీఎస్ ఆనంద్ కుమార్, బివియన్ పాత్ర, బిఆర్ బుగ్గారెడ్డి, ఎన్‌వి రమణ, వి.గోవిందరావు, పి.ప్రసాద్‌రావు, ఎం.బాబురావు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రను విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర - రాంబిల్లి: రాష్ట్రంలో యువగళం వినిపిద్దాం - వైసిపి అరాచక పాలనను అంతమొద్దిద్దాం అని రాష్ట్ర టిడిపి కార్యదర్శి దూళి రంగనాయకలు, మండల టీడీపీ అధ్యక్షులు వసంతవాడ దిన్ బాబులు పిలుపునిచ్చారు. శనివారం రాంబిల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారిరువురు మాట్లాడుతూ వైసిపి అధికారం చేపట్టాక రాష్ట్రంలో అన్ని వర్గాలు నిర్వీర్యమయ్యాయని ముఖ్యంగా యువత భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కసిరెడ్డి ప్రసాద్, మండల కార్యదర్శి లాలం తాతబాబు, మాజీ ఎంపీటీసీ కర్రి ప్రసాద్,మాజీసర్పంచ్ వై. చిట్టిబాబు, మాజీ సర్పంచ్ సి.హెచ్. సత్యనారాయణ పప్పల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

దళితుల సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర -దేవరాపల్లి: దళితుల సమస్యలు సత్వరమే పరిష్కారానికి కృషి చేస్తామని తహశీల్దార్ ఎం.లక్ష్మి అన్నారు. స్థానిక అంబేద్కర్ కాలనీలో శనివారం ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ చట్టాలు, పౌర హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, ఎంపీడీఓ సిహెచ్ సుబ్బలక్ష్మి, జిల్లా కమిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కాటపల్లి అప్పారావు, కె.వి.రమణ, ఆర్ఐ వై.శ్రీనివాసరావు, వీఆర్వోలు బి.నాగేశ్వరరావు, నూకరాజు, స్థానిక అంబేద్కర్ యూత్ సంఘం నాయకులు కంచిమాల అప్పారావు, కాటపల్లి అప్పారావు (ఐకెపి), సబ్బవరపు రాజబాబు, ఉల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రెండు బైకులు ఢీ

విశాలాంధ్ర - నక్కపల్లి: మండలంలో గొడిచెర్ల జాతీయ రహదారి వద్ద నక్కపల్లి నుండి తుని వైపు వెళుతున్న రెండు బైకులు ఢీకొట్టడంతో ఇరువురు తీవ్ర గాయాలపాలయ్యారు. నక్కపల్లి నుంచి గొడిచెర్ల వద్ద జంక్షన్ వద్ద ఉద్దండపురం గ్రామానికి చెందిన మరో బైక్ మలుపు తిప్పగా వేరొక బైక్ వెనుక నుంచి ఢీకొట్టడంతో ఇరువురికి తీవ్రగాయాలయ్యాయి. ఈ మేరకు 108 సిబ్బంది ఈ సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వారిని తుని ఏరియా ఆసుపత్రి తరలించినట్లు 108 సిబ్బంది శ్రీనివాస్, రాము తెలిపారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర - డుంబ్రిగూడ: మండలంలోని పోతంగి పంచాయతీ పరిధిలోని ఉన్న బిల్లాపుట్ గ్రామ గిరిజనులకు మానవ హక్కుల నేర నిరోధక సంఘం ఆంధ్రప్రదేశ్ ఏజెన్సీ రూరల్ అధ్యక్షురాలు కే.కృష్ణకుమారి శనివారం ఉచితంగా నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రతినిధి కె.రాజేష్ గిరిజన మహిళలు గిరిజనులు పాల్గొన్నారు.

పందులు స్వైరవిహారం

విశాలాంధ్ర - సీలేరు: జీకేవీధి మండలం సీలేరు మేజర్ పంచాయతీలో పందులు ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా స్వైర విహారం చేస్తుండటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పందుల వలన చిన్నారులకు మెదడు వాపు వ్యాధి సోకే ప్రమాదం ఉందని పందుల నివారణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

జనసేన క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - చీడికాడ: మండల కేంద్రంలోని జన సేన పార్టీ కార్యాలయంలో జనసేన వారియర్స్ ఆధ్వర్యంలో శనివారం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు, మహిళలు, నిరుద్యోగులు తదితర అన్ని వర్గాలకు చెందినవారు అభివృద్ధి చెందడమే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు, వారియర్స్ నాయకులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌ను కలిసిన జమీలు కుటుంబ సభ్యులు

విశాలాంధ్ర - నాతవరం: వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడానికి నర్సీపట్నం వచ్చిన ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డిని దివంగత నేత అంకంరెడ్డి జమీలు కుటుంబ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. అంకం రెడ్డి జమీలు భార్య, నాతవరం పీఏసీఎస్ అధ్యక్షురాలు అంకం రెడ్డి పార్వతీ, కుమార్తె డాక్టర్ సౌమ్యలు సీఎంను కలిసి మాట్లాడారు. వీరి వెంట ఉప సర్పంచ్ కరక అప్పలరాజు, ఎంపీటీసీ రేణుక తదితరులు ఉన్నారు.

ఖో-ఖో జాతీయ పోటీలకు అజయ్ ఎంపిక

విశాలాంధ్ర - అచ్యుతాపురం: హరిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న జి.అజయ్ జాతీయ స్థాయి ఖో-ఖో పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు వై.జగదీశ్వర్రావు తెలిపారు. ఇటీవల అండర్ 17 ఖో-ఖో, త్రో-బాల్ పోటీలకు రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో కె.భరత్, జి.అజయ్, ఎ.ఎస్.అఖిల, జి.శైలు నిలిచారు. వీరిలో జి.అజయ్ జాతీయ స్థాయి ఖో-ఖో పోటీల్లో ఎంపికవడంపట్ల పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ధర్మిరెడ్డి రాజు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామివారి దేవ స్థానంకు చెందిన జమ్మి నాగరాజు అనే బంట్రోతుకు పదవి విరమణ సన్మానసభ జరిగింది. ఈఈ శ్రీనివాసరాజు, ఏఈఓ శీని వాసరావు, నరసింహరాజు, అధికారులు, పాలకమండలి సభ్యుల నడుమ తుది వీడ్కోలు సన్మాన సభ ఘనంగా జరిగింది. సహాయ కార్యనిర్వహణాధికారి వై.శ్రీనివా సరావు, తొలుత రిటైర్ అయిన ఉద్యోగితోపాటు ఆయన కుటుంబ సభ్యుల చేత స్వామివారి దర్శనం చేయించారు. ఈఈ శ్రీనివాసరాజు, అధికారులు, సిబ్బంది ఆయనతో విధినిర్వహణలో జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కార్యక్రమంలో డి.రాంబాబు, ఏఈలు, ఏఈఓలు, పర్యవేక్షకులు, గుమస్తాలు, సిబ్బంది పాల్గొన్నారు.

పీహెచ్‌సీని డీఎంహెచ్‌ఓ తనిఖీ

విశాలాంధ్ర - జి.మాడుగుల: మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జమాల్ భాషా తనిఖీ చేశారు. పి.హెచ్.సిలోని వార్డులను తనిఖీ చేసి రోగుల సౌకర్యార్థం తక్షణమే బెడ్‌లను అందుబాటులో ఉంచేలా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది గ్రామ స్థాయిలో సందర్శనలు విధిగా నిర్వహించి మాతృ శిశు మరణాల నివారణకై తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్.సి వైద్యాధికారులు డా. రవి చంద్ర, డా శేషాధర్, జిల్లా టి.బి పర్యవేక్షకులు వి.కిరణ్ పాల్గొన్నారు.

వైసీపీ హయాంలో పేదలకు ఏ లోటు రాదు

మంత్రి గుడివాడ అమర్నాథ్

విశాలాంధ్ర - కశింకోట: జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పేదలకు ఎటువంటి లోటు ఉండదని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. గడపగడపకు మన ప్రభుత్వంలో కార్యక్రమంలో భాగంగా ఆయన శనివారం కశింకోటలో పర్యటించారు. స్థానిక రెల్లి వీధి, మేదర వీధి ప్రాంతాలలో ఆయన గడపగడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా? లేదా? అని ఆరా తీశారు. శిథిలావస్థకు చేరుకున్న తమ ఇంటిని మంత్రికి చూపించి తమకు పక్కా ఇంటిని నిర్మించాలని వేడుకున్నారు. దీంతో చలించిన మంత్రి అమర్నాథ్ అక్కడే ఉన్న అధికారులను పిలిపించి, వీరికి పక్కా ఇల్లు నిర్మించుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మళ్ళ బుల్లి బాబు, జెడ్పీటీసీ దంతులూరి శ్రీధర్ రాజు, కశింకోట వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి శ్రీనివాస్, కశింకోట సర్పంచ్ మంత్రి జయ రజిని, గున్నయ నాయుడు,మలసాల కిషోర్, కశింకోట ఎంపీటీసీ, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి వెన్నెముక వలంటీర్ వ్యవస్థ

- అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

విశాలాంధ్ర - హుకుంపేట: రాష్ట్రానికి వలంటీర్ వ్యవస్థ వెన్నెముక అని అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. శనివారం మండల కేంద్రం మార్కెట్ యార్డ్ గొడౌన్‌లో గ్రామ వలంటీర్లు, కన్వీనర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనట్లుగా మన రాష్ట్రంలో వలంటీర్ వ్యవస్థ నడుస్తుందని వాటి ద్వారా అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ నూతన సంవత్సరం నుంచి ప్రతీ 50 కుటుంబాలకు గ్రామసారధులుగా ఇద్దరు చొప్పున ప్రభుత్వం నియమిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూడా రాజుబాబు, వ్యవసాయ సలహా మండలి సభ్యుడు విశ్వేశ్వరరావు, కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ రామకృష్ణ, సర్పంచులు వెంకట పూర్ణిమ, సాంబ, బొంజుబాబు, లక్ష్మి, బేసు, ఎంపీటీసీలు సుశీల, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

హెల్పింగ్ హాండ్స్ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - పెందుర్తి: నాయుడుతోట హెల్పింగ్ హాండ్స్ సేవా సంఘం ద్వారా ఉత్తరాంధ్ర ప్రజలకు విశేష సేవలందిస్తున్న వైసీపీ నగర అధికార ప్రతినిధి యతిరాజులు నాగేశ్వరరావు మానవత్వానికి ప్రతీకగా నిలిచారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు అభివర్ణించారు. హెల్పింగ్ హాండ్స్ సేవా సంఘం రూపొందించిన 2023 న్యూ ఇయర్ క్యాలెండర్‌ను శనివారం ఆయన ఆవిష్కరించారు. బీసీ సంఘం నేత పక్కీ దివాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రమేష్ బాబు మాట్లాడుతూ స్వర్గీయ వైయస్సార్ వీరభక్తుడైన యతిరాజుల నాగేశ్వరరావు జీవీఎంసీ 94వ వార్డులో సొంత నిధులతో వృద్ధులకు పెన్షన్లు, వైద్య, రక్తదాన శిబిరాలు నిర్వహణ, కరోనా కాలంలో ప్రజలకు మందులు, నిత్యావసరాల పంపిణీ, మహాత్మా గాంధీ, అంబేద్కర్, వైయస్ తదితర ప్రముఖుల జయంతి, వర్ధంతి, కార్యక్రమాలు, వైసిపి ఆవిర్భావ దినోత్సవం, సిఎం జగన్ జన్మదిన వేడుకలు సహా అనేక సందర్భాల్లో వందలాది మందికి దుస్తులు పంపిణీ చేసి ఎందరికో ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ 30 ఏళ్ల క్రితం గణేష్ యువజన సేవా సంఘం ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళింగ సేవా సంఘం సభ్యులు బెందాళం సత్యవతి, శ్రీనివాసరావు, హెల్పింగ్ హాండ్స్ సభ్యులు చింతాడ సురేష్, కంచిపాటి జగదీష్, బుజ్జి, సువ్వాడ శ్రీను, యతిరాజుల చరణ్, రామరాజు, రవితేజ, శంకర్, ప్రకాష్, జిసి నాయుడు, నాయుడు, వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా కార్యదర్శి గోవింద్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

విశాలాంధ్ర - చింతపల్లి: పార్టీ బలోపేతానికై శ్రమించిన ప్రతి ఒక్కరికి వైసీపీలో సముచిత స్థానం ఉంటుందని చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌గా నియమితులైన జైతి రాజులమ్మ నియామకమే నిదర్శనమని ఆ పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షురాలు, పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి అన్నారు. మండలంలోని చౌడుపల్లి గ్రామ సమీపంలో గల చింతపల్లి మార్కెట్ యార్డు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి పార్టీ మండల అధ్యక్షుడు మోరి రవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆది నుండి పార్టీ బలోపేతానికి క్రియాశీలకంగా వ్యవహరిస్తూ విశ్వసనీయత, నిబద్ధతతో పనిచేస్తున్న వైసీపీ నాయకురాలు జైతి రాజులమ్మ సేవలను గుర్తించి చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌గా పట్టం కట్టడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యుడు తమర్భ నర్సింగరావు, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ గాడి నాగమణి, చింతపల్లి, కొయ్యూరు జెడ్పీటీసీలు పోతురాజు బాలయ్య, వార నూకరాజు, చింతపల్లి, జీకే వీధి, కొయ్యూరు ఎంపీపీలు కోరాబు అనూష దేవి, బోయిన కుమారి, బడుగు రమేష్, చింతపల్లి, జీకే వీధి, కొయ్యూరు సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు దురియా పుష్పలత, కుందేరి రామకృష్ణ, రేగటి ముసిలినాయుడు, పాడేరు వ్యవసాయ శాఖ డైరెక్టర్ సూరిబాబు, డిసిసిబి డైరెక్టర్ కిముడు సీతారాం, జీకే వీధి పీఏసీఎస్ అధ్యక్షులు వసుపరి ప్రసాద్, ఆ పార్టీ అరకు పార్లమెంట్ కార్యదర్శి గుణబాబు, పార్టీ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, జల్లి బాబులు, ఎంపీడీవో లాలం సీతయ్య పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైకుంఠ ద్వార దర్శనం ఏర్పాట్లు పూర్తి



విశాలాంధ్ర - గోపాలపట్నం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరాహ లక్ష్మీనృసింహ స్వామివారి ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ద్వార దర్శనం) ఏర్పాట్లు పూర్తి అయినట్లు భీమిలి ఎమ్మెల్యే ఎం.శ్రీనివసరావు, చీఫ్ ఫెస్టివల్ అధికారి ఆర్.జే.సి ఎమ్.వి సురేష్ బాబు, ఈఈ శ్రీనివాసరాజు తెలిపారు. జనవరి 2వ తేదిన సింహాద్రి అప్పన్న వైకుంఠనాధుని అవతారంలో ఉత్తర ద్వార దర్శనంకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పట్లు చేసినట్లు చీఫ్ ఫెస్టివల్ అధికారి తెలిపారు. స్వామివారి తొలి ఉత్తర ద్వార దర్శనం అనువంశిక ధర్మకర్త పి.అశోక్ గజపతిరాజు దంపతులు చేసుకుంటారని తెలిపారు. స్వామి వారి నిత్యాన్న ప్రసాదమునకు విశాఖపట్నం ఎన్ఏడీకి చెందిన కాసా సంతోష్ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి ఏఈఓ ఆనంద్ కుమార్‌కు రూ. 1,000.00/ రూపాయలు చెక్కు రూపంలో అందించారు. వీరికి స్వామివారి దర్శనం, వేద పండితులచే వేద ఆశీర్వచనం చేయించి ఆలయ ఇన్స్పెక్టర్ కనకరాజు ప్రసాదాలు అందజేశారు.

వీఎమ్మార్డీఏ ఇ-వేలంపై 2న డెమో

విశాలాంధ్ర - విశాఖ: వి.ఎ.ఆర్.డి.ఎ. లే అవుట్లలో అందుబాటులో ఉన్న 46 ఖాళీ ప్లాట్లను కొనుగోలు పోర్టల్ www.konugolu.ap.gov.in ద్వారా 3, 4 తేదీల్లో విక్రయించనున్నట్టు మెట్రోపాలిటన్ కమిషనర్ మల్లికార్జున ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి 78 బిడ్లు వచ్చాయని తెలిపారు. వాటిలో 22 ప్లాట్‌లకు 3న, 24 ప్లాట్‌లకు 4న ఇ-వేలం నిర్వహిస్తామని తెలిపారు. దీంట్లో పాల్గొనేవారు ఇ.వేలం ప్రక్రియ గురించి తెలుసుకునేందుకు వీలుగా వీఎమ్మార్డీఏ కార్యాలయం 3వ అంతస్తులో 2వ తేదీన ఉదయం 11 నుండి 12 గంటల మధ్య డెమో క్లాస్ ఏర్పాటు చేస్తామన్నారు.

బిడ్డర్లు ఈ డెమో క్లాస్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మండల పరిషత్ నూతన భవనం ప్రారంభం

విశాలాంధ్ర - అనంతగిరి: మండల కేంద్రంలో ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న మండల పరిషత్ కార్యాలయ భవనాన్ని శనివారం కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రారంభోత్సవం చేశారు. ఈ భవనం పూర్తి అవ్వడానికి ఎంతో కృషి చేసిన అనంతగిరి మండల పరిషత్ అధ్యక్షురాలు శెట్టి నేలవేణిని అభినందించారు. ఈ భవనం ప్రారంభమై సుమారు 15 సంవత్సరాలు గడుస్తున్నా పూర్తి కాకపోవడంతో స్థానిక ఎంపీపీ కల్పించుకునే జిల్లా కలెక్టర్‌కు, జిల్లా పరిషత్ చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి స్పందించిన జిల్లా కలెక్టర్ 15 లక్షలు, జిల్లా పరిషత్ నిధుల నుంచి పది లక్షలు, మండల పరిషత్ జనరల్ ఫండ్ నుంచి 15 లక్షలు కేటాయిస్తూ ఈ భవనం పూర్తయ్యేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్యాలయ ఫర్నిచర్‌కు, మంచినీళ్లకు రెండు లక్షలు అదనంగా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం బొర్రా ప్రాంతంలో పార్కింగ్ స్థలాల ఏర్పాట్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సభ్యులు గంగరాజు, రాష్ట్ర ఎస్టీ సెల్ మెంబర్ రామలక్ష్మి, మండలంలో ఉన్న ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యుడు షేక్ మదీనా, సర్పంచులు సోమల రూతు, జన్ని అప్పారావు, కిలో మోష్య, ఎంపీడీవో శ్రీ హర్షిత్, తహశీల్దార్ రాంబాయి, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - ఆనంద పురం: స్థానిక ఎంపీడీవో సమావేశ మందిరంలో విశాలాంధ్ర 2023 క్యాలెండర్‌ను సీఐ రామ చంద్రరావు, ఎంపీడీఓ అడప లవరాజు, ఈఓపీఆర్డీ ఆంజనేయులు, ఎస్సైలు నరసింహ మూర్తి, శ్యాంసుందర్‌లు ఆవిష్క రించారు. అనంతరం విశాలాంధ్రకు మంచి వార్తలు సేకరిస్తూ సంస్థకు సహకరిస్తున్న ఆనందపురం విలేకరి రౌతు నాగ రాజును విశాలాంధ్ర విశాఖ బ్రాంచ్ మేనేజర్ రామకృష్ణ అధికారులు, ప్రజా ప్రతి నిధులు సమక్షంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షులు బంక సత్యం, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బంటుపల్లి మణిశంకర్ నాయుడు, వైసీపీ మండల ప్రధాన కార్యదర్శి సచివాలయ కన్వీనర్ కోన శ్రీనివాసరావు, స్థానిక నాయకులు చందక పాం దురంగ, రిపోర్టర్లు పుల్లేటికుర్తి రవికుమార్, రోకళ్ళ రాజాసూర్య నారాయణ, దువ్వి ఎర్రయ్య రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేట: విశాలాంధ్ర క్యాలెండర్ 2023 ప్రచురణకు ప్రకటనలు ఇచ్చి ఎంతో సహకరించిన వైసీపీ నాయ కులు ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సంద ర్భంగా జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, ఉత్తర విశాఖ నియోజక వర్గం ఎన్నికల పరిశీలకులు చిక్కాల రామా రావు మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలపై కథనాలు రాస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న విశాలాంధ్ర దినపత్రిక క్యాలెండర్ రంగు రంగులతో అందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షుడు దగ్గుపల్లి సాయి బాబా, పీఏసీఎస్ చైర్ పర్సన్ దేవవరపు రాజేష్‌ఖన్నా, జగతా శ్రీను, నీలాపు బాలకృష్ణారెడ్డి, అప్పలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి: ఏడు దశాబ్దాలుగా తెలుగు ప్రజలకు విశేష సేవల ందిస్తున్న విశాలాంధ్ర దినపత్రిక అక్షరాక్షరం అభ్యుదయమని, సమాజోద్ధరణే లక్ష్యంగా నడుస్తోందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసరావు కొనియాడారు. విశాలాంధ్ర 2023 నూతన క్యాలెండర్‌ను, జీవీఎంసీ 97వ వార్డు గిరిప్రసాద్ నగర్ సిపిఐ కార్యాలయంలో శనివారం ఉదయం పార్టీ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కే.నారాయణ రావు, రమణ, లక్ష్మి, జగ్గారావు, తరుణ్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కోటవురట్ల: బడుగు, బలహీన వర్గాల, కార్మికుల సమస్యల పరిష్కారంలో విశాలాంధ్ర దినపత్రిక ఎనలేని కృషి చేస్తుందని ఎంపీడీవో చంద్ర శేఖర్ అన్నారు. మండల పరిషత్ కార్యాల యంలో శనివారం విశాలాంధ్ర రిపోర్టర్ నూకరాజు ఆధ్వ ర్యంలో విశాలాంధ్ర 2023 క్యాలెండర్‌ను మండలస్థాయి అధి కారుల సమక్షంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ విశాలాంధ్ర క్యాలెండర్‌ను ఆవిష్క రించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీ ఆర్డీ ప్రేమ్ సాగర్, గృహ నిర్మాణ శాఖ అధికారి జగదీశ్వ రరావు, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ కరుణ, పంచాయతీ రాజ్ జేఈ వర్మ, కోటవురట్ల మేజర్ పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, ఉపాధి ఏపీవో గంగు నాయుడు, సిద్ధబత్తుల రాజారావు, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొండదారి పరుగు - ఆరోగ్యానికి మెరుగు

విశాలాంధ్ర - పాడేరు: ఆరోగ్యాన్ని మెరుగు పర్చుకొని దృఢ శరీరం పెంపొందించుకోవడం ద్వారా అగ్నిమాపక శాఖ ప్రజలకు మరింత మెరుగైన సేవలందిస్తామని జిల్లా అగ్నిమాపక అధికారి పేరూరి శ్రీనివాస్ చెప్పారు. ఆ శాఖ జిల్లా సిబ్బందితో శనివారం పాడేరు ఘాట్ రోడ్డు పరుగులో పాల్గొన్న శ్రీనివాస్ మాట్లాడుతూ నక్కలపుట్టు చెక్ పోస్టు నుండి గరికబంద పాత చెక్ పోస్టు వరకు సుమారు 26 కిలోమీటర్ల పరుగు చేయాలని నిర్ణయించామని అన్నారు. ఈ ఘాట్ రోడ్డు పరుగును జిల్లా పరిశ్రమల అధికారి నవీన్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ఘాట్ రోడ్డు పరుగులో లీడింగ్ ఫైర్‌మేన్ ఎఎల్.బాలకృష్ణ, ఫైర్ మెన్ ఎస్.గిరీష్, కె.రాము, హెూంగార్డు కె.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అన్‌రాక్ నిర్వాసితుల రెండు సెంట్ల పంపిణీ ప్రస్తావన ఏదీ...?

విశాలాంధ్ర - మాకవరపాలెం: ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్‌రెడ్డి తన బహిరంగ సభలో ఎక్కడా అన్‌రాక్ నిర్వాసితుల రెండు సెంట్ల స్థలం పంపిణీ గురించి ప్రస్తావించకపోవడం శోచనీయమని అన్‌రాక్ నిర్వాసితుల ఉద్యమ కారుడు, బూరుగుపాలెం ఎంపిటిసి రుత్తల యర్రాపాత్రుడు ఆరోపించారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎప్పటినుండో మాకవరపాలెం మండలంలో అన్‌రాక్ నిర్వాసితులకు రెండు సెంట్ల స్థలం పంపిణీ కాలేదన్నారు. అన్‌రాక్ నిర్వాసితుల రెండు సెంట్లు స్థలం పంపిణీ చేస్తామని ప్రకటనలు చేసిన నాయకులు నిజస్వరూపం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సభ ద్వారా బట్టబయలు అయిందన్నారు. ఈ కార్యక్రమంలో బూరుగుపాలెం సర్పంచ్ రమణ, మాకవరపాలెం ఉపసర్పంచ్ లాలం రాము, పివి అగ్రహారం మాజీ సర్పంచ్ బాబురావు పాల్గొన్నారు.

ANDHRA UNIVERSITY
SCHOOL OF DISTANCE EDUCATION
(Programs Entitled by the Distance Education Bureau, UGC New Delhi)

ADMISSION NOTIFICATION FOR THE CALENDAR YEAR 2023

Online applications are invited from the candidates for Admission into the following Courses in the School of Distance Education, Andhra University, Visakhapatnam, Andhra Pradesh for the **Calendar Year 2023.**

A) Open and Distance Learning (ODL) Programs
I. GRADUATE COURSES : B.A. | B.COM | B.Sc
II. POST GRADUATE COURSES : MBA | MCA | MA | M.COM | MHRM | MJMC | M.Sc
MBA & MCA course duration : 2 years (4 semesters)

For Program details, eligibility, fee, duration etc.,
Visit : www.andhrauniversity-sde.com, Ph : 0891-2754966, 2844162/2844164

B) Online Programs : 1) B.Com. (Accountancy) 2) M.A. (Sociology)

For admissions into Online Programs Visit : www.auonline.in
PH + 91 9175185223, Email : ol.admissions@andhrauniversity.edu.in

Applications Online submission link opens from 01-01-2023
Last date for Online submission of Applications..............20-03-2023
With a late fee of Rs. 500/-...31-03-2023

Note : All Courses shall have an internal assessment component of 30% marks.
Visakhapatnam
Dt. 30-12-2022 DIRECTOR

విశాలాంధ్ర 2023 క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - పాయకరావుపేట: విశాలాంధ్ర క్యాలండర్ 2023 ప్రచురణకు ప్రకటనలు ఇచ్చి ఎంతో సహకరించిన టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కణ జరిగింది. ఈసందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు మాట్లాడుతూ రంగు రంగులతో విశాలాంధ్ర క్యాలండర్ ఆకర్షనీయంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, కంకిపాటి వెంకటేశ్వరరావు, యాళ్ళ వరహాలబాబు, వంకా వెంకటరమణ, చింతకాయల రాంబాబు, చించలపు ప్రదీప్, చిక్కాల శ్రీను, కీర్తి సీతారాం, పల్లా విలియం కేరి, గుల్లా నాగరాజు, లెక్కల గోవిందు కట్టా శ్రీను, వేములపూడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఘాట్ రోడ్డుకు మరమ్మతులు

విశాలాంధ్ర - రంపచోడవరం: మారేడుమిల్లి, చింతూరు మధ్యలో గల పాములేరు వాగు సమీపములో సింగిల్ లైన్ రోడ్డును మరమ్మతులు చేయించడం జరిగిందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే పేర్కొన్నారు. శనివారం స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే మాట్లాడుతూ మారేడుమిల్లి,చింతూరు మధ్యలో పాములేరు వాగు సమీపంలో సింగిల్ లైన్ రోడ్డు మొత్తం పాడైపోయిందని అదేవిధంగా రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉన్నదని ఈ రోడ్డు మరమ్మతులకు ప్రతిపాదనలు ఆర్ అండ్ బి శాఖ ద్వారా తయారు చేయించి సుమారు కిలోమీటర్ రోడ్డును 59 లక్షల రూపాయల వ్యయంతో వేయించడం జరిగిందని ఆయన తెలిపారు.

చింతూరులో అయ్యప్ప భక్తుల ర్యాలీ

విశాలాంధ్ర - చింతూరు: అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరులోని అయ్యప్ప భక్తులు నిరసన గళం వినిపించారు. హిందూ దేవుడు అయ్యప్ప స్వామి పట్ల అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం నుండి చింతూరు పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. హిందూ ధర్మాన్ని కాపాడాలంటూ, హిందువుల మనోభావాలు దెబ్బతినెలా అయ్యప్ప స్వామి పుట్టుకపై అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి బైరి నరేష్‌ను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎస్ఐ యాదగిరికి వినతి అందించారు. ఈ కార్యక్రమంలో చింతూరు అయ్యప్ప భక్తులు భాస్కర్ గురుస్వామి, మణి గురుస్వామి, ఈశ్వరచారి గురుస్వామి, సూర్యచంద్ర రావు, హిందూ ధర్మ సేవా సమితి సభ్యులు పయ్యాల నాగేశ్వరావు, శ్రీరామ్, రవి,కాశీ ప్రదీప్, గణేష్, పోసి, చిట్టీ, చిన్ని, సోమరాజు తదితరులు పాల్గొన్నారు

మామిడిపల్లి గ్రామంలో ఇదేమి ఖర్మ

విశాలాంధ్ర-దేవరాపల్లి: దేవరాపల్లి మండలం మామిడిపల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు దేవరాపల్లి తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు పాల్గొని ప్రతి ఇంటికి వెళ్ళి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ కార్యదర్శి శరకాన సూర్యనారాయణ, కొత్తపల్లి మాజీ సర్పంచ్ పెద్దాడ వెంకట రమణ, కొప్పాక కాసుబాబు, గంధం జగ్గారావు, మాజీ ఎమ్‌పిటిసిలు పెంట అప్పలనాయుడు, నెక్కెల అప్పలనాయుడు, పూడి అక్కునాయుడు, సమ్మంగి సత్యం, కింతాడ రావలయ్య, బి.గోవింద, జి దేముడు, ఎం.అప్పారావు పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

వార్డు సచివాలయ కన్వీనర్లతో సమావేశం

విశాలాంధ్ర - మల్కాపురం: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు విశాఖ పశ్చిమ ఇంచార్జి ఆడారి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో 58 వార్డు లో శనివారం 58,59 వార్డుల సచివాలయం కన్వీనర్స్, మరియు వాలంటీర్స్ ఆత్మీయ సమావేశం జరిగింది. 58వ వార్డు కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యులు, టౌన్ ప్లానింగ్ చైర్మన్ గులిగిందాల లావణ్య హాజరై మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరువ చేసే బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సోము నాయుడు, 58వ వార్డు అధ్యక్షులు గులిగిందాల కృష్ణ, 59వ వార్డు అధ్యక్షులు పుర్రె సురేష్, రేవల్ల కలిశా, సత్యనారాయణ, శ్రీనివాస్ రాజు, పిలక రమణ, వరహాలు, పెంటరావు, పెద్దిరాజు, బాబీ, శ్రీరామ్మూర్తి, పెద్దాడ అప్పలరాజు, రాంబాబు, సంపత్, నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

లక్ష్మీపురం రోడ్డుకు శంఖుస్థాపన

విశాలాంధ్ర - పెందుర్తి: జీవీఎంసీ 95వ వార్డు పాపయ్య రాజుపాలెం, భవానినగర్ నుండి లక్ష్మీపురం వసంతగార్డెన్స్ వరకు ప్రధాన రహదారి నిర్మాణానికి నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్, స్థానిక కార్పొరేటర్ ముమ్మన దేముడు శనివారం ఉదయం శంకుస్థాపన చేసారు. జీవీఎంసీ నిధులు రూ 99.23 లక్షలతో తారు రోడ్డు నిర్మాణం పనులకు వారు కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పేరూరి చినబాబు, పేరూరి ప్రకాశం, రోమాల నూకరాజు, బొడ్డు నారాయణమూర్తి, కాళ్ళ గంగాధర్, అయిత ఎర్రయ్య, మనలత జోబ్ దాస్, చిట్టిబోయిన అప్పలరాజు, మాధవరావు, చిప్పల చందు, కృష్ణ మోహన్, సంతోష్, దేవుడుబాబు, కె.వి.ఆర్.లక్ష్మి సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్, పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నగర మేయర్, కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: నూతన సంవత్సరం సందర్భంగా విశాఖ నగర ప్రజలకు మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, కమిషనర్ పి రాజాబాబు శుభాకాంక్షలు తెలిపారు. నగర ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు మౌలిక వసతులు కల్పించేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తామని, పారిశుధ్యం, మంచినీరు, విద్య , వైద్యం తదితర అంశాలకు అధిక ప్రాధాన్తీస్తూ నగరాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్తామని పేర్కొన్నారు.

సేంద్రియ వ్యవసాయమే మేలు

విశాలాంధ్ర - వి. ఆర్.పురం: మండలంలోని చొక్కనపల్లి గ్రామానికి చెందిన తొడం రాజు తన పొలంలో రసాయనక ఎరువులు వాడకుండా సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేస్తూ మిర్చ పంటను పండిస్తుండటంతో స్థానిక మండల తాసిల్దార్ ఎన్. శ్రీధర్ సందర్శించారు. ఆ రైతుకు పలు సూచనలను సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పులి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - మల్కాపురం: హిందుస్థాన్ షిప్‌యార్డు లిమిటెడ్ కార్మికులు, యాదవ అసోసియేషన్ ప్రతినిధులు ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ శనివారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మాడిసి రమణమూర్తి యాదవ్, అసోసియేషన్ ప్రతినిధులు మురళి, జోగిరాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు,

జనసేన పార్టీ కమిటీ వేయండి

విశాలాంధ్ర - ఆనందపురం: జనసేన పార్టీ ఆనందపురం మండలానికి కమిటీ వేయాలని జనసేన నాయకులు మజ్జి శ్రీనివాసరావు (ఎక్స్ ఆర్మీ) మజ్జి శ్రీనివాసరావు కోరారు. జనసేన పార్టీ గ్రామస్థాయి నుంచి మరింత బలపడాలంటే కమిటీలు ముఖ్యమని అన్నారు. కమిటీలు ప్రక్రియను సంక్రాంతి లోపే వేగవంతం చేయాలని, ఈ విషయంలో జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ దృష్టికి తీసుకెళ్లామని, అలాగే భీమిలి ఇన్చార్జ్ సందీప్ పంచకర్ల కమిటీ ప్రక్రియను అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి మరోసారి తీసుకెళ్లాలని అన్నారు.

బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర - రంపచోడవరం: మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును శనివారం రంపచోడవరం గ్రామంలోని ఎ.పి.టి.డబ్ల్యు రెసిడెన్షియల్ (బాలికల) పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఫస్ట్ క్లాస్ జుడిషియల్ మేజిస్ట్రేట్, చైర్మన్ బి.ప్రవీర్ బాలికలకు వివిధ రకాల చట్టాలపైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసూన, చైల్డ్ కౌన్సిలర్ శ్రీదేవి, న్యాయవాదులు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.సత్య ప్రసాద్, చుక్క సంతోష్ కుమార్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

బొబంగిపాడులో ఇదేం ఖర్మ

విశాలాంధ్ర - జి.మాడుగుల: గడుతూరు పంచాయతీ బొబంగిపాడు గ్రామంలో టీడీపీ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కొర్రా పద్మ మాట్లాడుతూ మన రాష్ట్రానికి వైసీపీ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ మర్రి శోభన్ బాబు, వి.వీర్రాజు, పి.చిట్టిబాబు, మల్లేష్, నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో ధనుర్మాస మేలుకొలుపు

విశాలాంధ్ర- యలమంచిలి/రాంబిల్లి: ధనుర్మాస మేలుకొలుపులో పాల్గొనటం వల్ల భక్తితో పాటు ఆరోగ్యానికి కూడా మంచిదని "సమరసతా సేవా ఫౌండేషన్" సబ్ డివిజన్ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు అన్నారు. వాడ నరసాపురం గ్రామ మేలుకొలుపు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఈ నెల విష్ణు మూర్తికి ప్రీతికరమైనది అన్నారు. ఈ చలిలో చన్నీటి స్నానమాచరించి నగర సంకీర్తన చేయటం ఆరోగ్యానికి ఎంతో మంచిది అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు, మండలం కన్వీనర్ సూరాడ నూకరాజు, కోదండరాం, బాలపరమేశ్వరరావు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

గోవాడ వేంకటేశ్వరుని ఆలయానికి గోడ గడియారం వితరణ

విశాలాంధ్ర -చోడవరం: మండలంలోని చరిత్ర ప్రసిద్ధి చెందిన గోవాడ వేంకటేశ్వరుని ఆలయానికి గోడ గడియారాన్ని విశాఖకు చెందిన నగల వ్యాపారులు వైభవ్ జ్యూయలర్స్ వారు అందజేసారు. ఆలయ అర్చకులు పెదబాబుకు శనివారం వైభవ్ ఉద్యోగులు అందజేసారు. ఈ కార్యక్రమంలో మేనేజర్లు గణేష్, సంతోష్, శ్రీను, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి పంట ధ్వంసం

విశాలాంధ్ర - దుంబ్రిగూడ: మండలంలోని సాగర పంచాయతీ పరిధిలోనున్న టికిలిబెడ్డ గ్రామంలోని 11/2 ఎకరాల గంజాయి పంటను శనివారం ధ్వంసం చేసినట్లు అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ జీడి బాబు, దుంబ్రిగూడ సబ్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గంజాయి సాగు నిర్మూలన కొరకు తమ శాఖ ప్రత్యేక దృష్టిసారిస్తూ గంజాయి పంటలను ధ్వంసం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామ సచివాలయ మహిళా పోలీసులు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహార కోటా బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - దుంబ్రిగూడ: ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహార నిత్యావసర సరుకులను గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీని వాసరావు చెప్పారు. శనివారం ఇక్కడి మండల కేంద్రంలో గల డిఆర్ డిపోను ఆయన సంద ర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఫ్రీ, కోట బియ్యమును ఆయా ప్రభుత్వాలు అందిస్తున్నార న్నారు. అయితే రేషన్ దారులు బియ్యాన్ని సద్వినియోగం చేసుకో వాలని ఆయన సూచించారు. ఇక్కడి డిఆర్డిపోను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆయన వెంట డిటి ముజీద్ విఆర్ఓ ఝాన్సీ వీఆర్ఏ బాలయ్య సేల్స్ మెన్ సాంబమూర్తి పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం: ఎమ్మెల్యే చెట్టి

విశాలాంధ్ర - హుకుంపేట: గిరిజన గ్రామల్లో సంక్షేమ పథకాలు అందిస్తూ గ్రామల అభివృద్ధే లక్ష్యంగా ప్రతీ గ్రామంలో సమస్యలు పరిస్కారమే దిశగా ప్రభుత్వం ప్రతీ అడుగు ముందుకు వేస్తుందని అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. శనివారం మండలంలోని పాతకోట పంచాయతీలోని పాలేం, చింతలవీది, దిగరూడి గ్రామల్లో గడపగడపకూ మన ప్రభుత్వం నిర్వహించారు. 181 గడపలకు వెళ్లి సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. గ్రామల్లో మంచినీరు, చెక్ డ్యామ్, డ్రైనేజీల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరారు. త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కూడా రాజుబాబు, మండల అధ్యక్షులు గెమ్మెలి కొండబాబు, మార్కెట్ యార్డ్ చైర్మెన్ సివేసి కొండలరావు, సొసైటీ బ్యాంకు చైర్మెన్ రామకృష్ణ, స్థానిక సర్పంచ్ పాటి లక్ష్మి, ఎంపీటీసీలు సంబాయి కొండమ్మ, కొర్ర నాగరాజు, మజ్జి హరి, సచివాలయ సిబ్బంది డిజిటల్ అసిస్టెంట్ బాలన్న, ఎనిమల్ హస్బండ్రీ అసిస్టెంట్ సింహాచలం, ఇంజనీర్ అభి, హెల్పర్ వెంకట్రావు, వీఆర్వో చరణ్, మండల నాయకులు సామ్యూల్, చిన్నయ్య, బాలన్న తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రాలో చేసిన సేవలకు ఆస్ట్రేలియాలో అవార్డు

విశాలాంధ్ర - పాయకరావుపేట: ఐ ఓపెనర్స్ పేరుతో ఆస్ట్రేలియా దేశంలోనే కాకుండా ఆంధ్రప్రదేశ్‌లో చేసిన సేవలకు ఐ ఓపెనర్స్ అంతర్జాతీయ వ్యవస్థాపకులు డాక్టర్ దేవిడ్ మోరేకు ఆస్ట్రేలియా దేశ ప్రభుత్వం మెడల్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఆస్ట్రేలియా అవార్డుతో సన్మానిం చింది. ఈమేరకు పాయక రావుపేట వచ్చేసిన అవార్డు గ్రహీత డాక్టర్ దేవిడ్ మోరేకు ఐ ఓపెనర్స్ డైరక్టర్ డాక్టర్ కుమార్ ఆర్‌కె ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ కుమార్ మాట్లాడుతూ ఐ ఓపెనర్స్ ఆధ్వర్యంలో 18 ఏళ్ళుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నో కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. వేలాది మందికి కంటి శస్త్ర చికిత్సలు ఉచితంగా చేశామని, అవసరమైన వారికి కళ్లజోళ్లు, మందులు ఉచితంగా పంపిణీ చేశామన్నారు. ఇక్కడ చేసిన సేవలు గుర్తించిన ఆస్ట్రేలియా ప్రభుత్వం అక్కడి గవర్నర్ జనరల్ చేతుల మీదుగా డాక్టర్ దేవిడ్ మోరేకు అవార్డు ఇవ్వడం హర్షనీయమన్నారు.

అలాగే ఐ ఓపెనర్స్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేశారు. పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆస్ట్రేలియాకు చెందిన ఎంఆర్ఎస్ గేమోరే తదితరులు పాల్గొన్నారు.

గుంటపల్లిలో వివాదంపై డీఎస్పీ విచారణ

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని గుంటపల్లి గ్రామంలో క్రిస్మస్ రోజున జరిగిన వివాదంపై ఇరు వర్గాలకు చెందిన వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నర్సీపట్నం ఇన్‌ఛార్జి డీఎస్పీ కె.ప్రవీణ్‌కుమార్ విచారణ నిర్వహించారు. గ్రామంలో క్రిస్మస్ రోజున ప్రార్థనలు ముగించుకొని కుటుంబ సభ్యులతో కారులో వెళ్తున్న సమయంలో దారికి అడ్డంగా కొంతమంది నిలబడ్డారని, అడిగినందుకు కులంపేరుతో దూషించి, తనను, తన కుమారుడు నాగార్జునను కొట్టారని గుంటపల్లి గ్రామానికి చెందిన పయ్యు చిన మరియమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తోట రాజేష్, గంట హరీష్, పైడికొండ శ్రీను తదితరులపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే తమను కొట్టి గాయపరిచారంటూ మరో వర్గానికి చెందిన వాసం వెంకటస్వామి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇరు వర్గాలు పెట్టిన కేసులపై డీఎస్పీ కె.ప్రవీణ్‌కుమార్ ఇరు వర్గాలతో విచారణ నిర్వహించారు. కేసును పూర్తి స్థాయిలో విచారణ నిర్వహించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయన వెంట సీఐ అప్పలరాజు, ఎస్సై రమేష్ ఉన్నారు.

మంత్రి అమర్నాథ్ చొరవతో బాధితునికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - కశింకోట : మండలంలోని గొబ్బూరు గ్రామానికి చెందిన మళ్ల రోహిత్ పుట్టినప్పటినుంచి మెదడు ఎదుగుదల లేకపోవడంతో దయనీయ స్థితిలో జీవనాన్ని గడుపుతున్నాడు. ఈ చిన్నారికి వైద్యం అందించడానికి తల్లిదండ్రులకు ఆర్థిక స్తోమతలేదు. తమ బిడ్డ దైన్యస్థితిని చూస్తూ నిత్యం బాధ పడే ఈ కుటుంబం మంత్రి గుడివాడ అమర్నాథ్ ను ఆశ్రయించింది. రోహిత్ తండ్రి యుగంధేశ్వరరావు, తల్లి భాగ్య మంత్రి వద్దకు వచ్చి తమ బిడ్డకు మెరుగైన వైద్య సహాయం అందించేందుకు సహకరించాలని కోరారు. దీనిపై ఆయన వెంటనే స్పందించి నర్సీపట్నంలో పర్యటించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వస్తున్నారని, ఆ సందర్భంలో రోహిత్ ను నర్సీపట్నం తీసుకురమ్మని మంత్రి చెప్పడంతో శుక్రవారం ఈ బాధితులు నర్సీపట్నం చేరుకున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సభా కార్యక్రమం ముగించుకుని బయటికి వచ్చిన వెంటనే అమర్నాథ్, సీఎం జగన్మోహన్ రెడ్డికి రోహిత్ ను చూపించి ఆ బిడ్డ పడుతున్న ఇబ్బందులను వివరించారు. వెంటనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కలెక్టర్ ను పిలిచి, ఈ బిడ్డకు తక్షణ వైద్య సహాయం కింద లక్ష రూపాయలు అందించాలని ఆదేశించారు. సీఎం ఆదేశాల అనుసరించి రోహిత్ వైద్యం కోసం కలెక్టర్ లక్ష రూపాయలు మంజూరు చేశారు. ఆ చెక్కును శనివారం మంత్రి అమర్నాథ్ రోహిత్ తల్లిదండ్రులకు అందజేశారు. దీంతో రోహిత్ తల్లిదండ్రులు మంత్రి అమర్నాథ్ కు, కలెక్టర్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

జగన్ చెంచెల్ గూడ జైలుకు దత్త పుత్రుడైతే పవన్ ప్రజలకు దత్తపుత్రుడు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: జగన్ చెంచెల్ గూడ జైలుకు దత్త పుత్రుడైతే పవన్ ప్రజలకు దత్తపుత్రుడు అని జనసేన నాయకులు కోన తాతారావు అన్నారు. శనివారం ఉదయం నగరంలోని పౌర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన విలేరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిన్న నర్సీపట్నం సభ కేవలం పవన్ ఇతర ప్రతి పక్ష నేతల్ని వ్యక్తి గతంగా దూషించడానికే పరిమితమవటం చూస్తుంటే ఆయనలో ఓటమి భయం కనబడుతుందన్నారు. జగన్ రెడ్డికి..తనతో పాటు ఆర్థిక నేరాలతో సీబీఐ కేసులో ఉన్న అయోధ్య రామిరెడ్డి, పార్థ సారథి రెడ్డి,విజయ సాయిరెడ్డి లాంటి వారు నిర్మాతలుగా ఉంటే..పవన్ కళ్యాణ్‌కి ప్రజలే నిర్మాతలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో చోడవరం జనసేన ఇన్చార్జ్ పి వి ఎస్ ఎన్ రాజు, ఉత్తర నియోజకవర్గం ఇంచార్జ్ పసుపులేటి ఉషా కిరణ్ పాల్గొన్నారు.

అక్రమ కేసులు పెట్టడం సిగ్గు చేటు

విశాలాంధ్ర -పాడేరు: డిసెంబర్ 28న పాడేరు స్థానిక సిఎహెచ్ పాఠశాలలో 8వ తరగతి చదువుతూ ఎస్. దోని అనే విద్యార్థి అనారోగ్యంతో మరణించాడని వీటిపై ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేయడం సరికాదని ఎఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ కె. రాజశేఖర్, ఎఐటియుసి జిల్లా కో. కన్వీనర్ అమర్, గిరిజన సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి కె. రాధకృష్ణ అన్నారు. గిరిజన విద్యార్థులకు, ప్రజాలకు ఎప్పుడు ఎక్కడ అన్యాయం జరిగిన స్పందించడానికి ముందుంటమన్నారు. ఇప్పటికైనా ప్రభూత్వం, అధికారులు తమ తీరును మార్చుకుని కేసులు ఎత్తి వేయాలన్నారు. గిరిజన సంక్షేమ పాఠశాలల్లో ఎంతో మంది విద్యార్థినీ, విద్యార్థులకు పౌష్టికాహారం అందకా మృత్యువాత పడుతున్నారన్నారు. విద్యార్థి, ప్రజా సంఘాలు సర్వేచేసి ఎన్నో సమస్యలు వెలికితీసి ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకువచ్చేవాళ్లం అన్నారు. ప్రతి హాస్టల్లో హెల్త్ వాలంటిర్ లను నియనించాలన్నారు. మెస్ చార్జిలు నెలకు రూ. 3000 పెంచాలన్నారు. విద్యార్థి మరణాలు జరగకుండా ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. విద్యార్థి వరుస మరణాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జిలతో విచారణ చేయాలన్నారు.

4 నుండి త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు

విశాలాంధ్ర-చోడవరం : చోడవరంలో జనవరి 4 నుండి 3 రోజుల పాటు స్వయం భూ విఘ్నేశ్వర స్వామి దేవస్థానం నందు త్యాగరాజు ఆరాధనోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సంగీత పాఠశాల ట్రస్టు ప్రిన్సిపాల్ రాయవరపు నానాజీ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కరణం ధర్మశ్రీ చేతుల మీదుగా కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు.

బొకేలు వద్దు అనాథాశ్రమానికి విరాళాలు ఇవ్వండి

విశాలాంధ్ర - విశాఖ : వి ఎం ఆర్ డి ఏ అధికారులు ఉద్యోగులు నూతన సంవత్సర శుభాకాంక్షల కోసం బొకేలు, పండ్లు, స్వీట్లు కొనుగోలు చేయవద్దని ఇన్ ఛార్జి మెట్రోపాలిటన్ కమిషనర్ ఏ మల్లికార్జున సూచించారు. బొకేలు, పండ్లు, స్వీట్లు కొనుగోలు చేయడానికి బదులు ప్రతి ఒక్కరి నుంచి కొంత మొత్తాన్ని విరాళంగా సేకరించి అనాథాశ్రమానికి విరాళంగా ఇవ్వాలని కోరారు. దీంతో అధికారులు, ఉద్యోగులు తమ వంతుగా విరాళాలు అందజేశారు. ఈ మొత్తం వీఎమ్మార్డీఏలోని అన్ని విభాగాల నుంచి సుమారు 2 లక్షల పది వేలు వసూలైంది. ఆదివారం ఈ మొత్తాన్ని ఇన్ ఛార్జి ఎంసీకి అందజేయనున్నారు.

పెంచిన పెన్షన్లు పంపిణీకి సిద్ధం

విశాలాంధ్ర - చింతపల్లి : - రాష్ట్ర ప్రభుత్వం 2500/- నుంచి 2750/- లకు పెంచిన పెన్షన్లతో పాటు, నూతనంగా మంజూరు కాబడిన పెన్షన్ లను నేటి నుంచి లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని ఎంపీడీవో లాలం సీతయ్య అన్నారు. వెలుగు ఏపిఎం నాయుడు తో యూనియన్ బ్యాంక్ మేనేజర్ ను కలిసి జగనన్న తోడు దరఖాస్తులను త్వరితగతిన బ్యాంకు అనుసంధానం చేయాలని కోరడం జరిగిందన్నారు.

గరుడ వాహనంపై స్వామి వారి తిరువీధి సేవ

విశాలాంధ్ర - నక్కపల్లి: మండలంలో ఉపమాక క్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా శనివారం గరుడ వాహనంపై స్వామి వారి తిరువీధి సేవ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాదాచార్యులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, సంక్షరణపల్లి కృష్ణాచార్యులు, టిటిడి విజిలెన్స్ సిబ్బంది కుమార్ ఉన్నారు.

చిట్టినాయుడు మృతి పట్ల సంతాపం

విశాలాంధ్ర - చీడికాడ: మండలంలోని ఖండివరం గ్రామసర్పంచ్ శిరంరెడ్డి లక్ష్మి భర్త శిరంరెడ్డి గడ్డయ్య (చిట్టినాయుడు) గత కొద్ది కాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందారు. విషయం తెలుసుకున్న వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాలను మూసివేసి తమ సంతాపాన్ని ప్రకటించారు. మాజీ యమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, టిడిపి నాయకులు పైలా ప్రసాదరావు, మాజీ ఎంపీపీ కుచ్చు కళావతి, రెడ్డి రాము, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పోతల చిన్నంయుడు తదితరులు గడ్డియ్య మృతదేహానికి నివాళులర్పించారు.

కాఫీ గిట్టుబాటు ధర కల్పించాలి

విశాలాంధ్ర - అనంతగిరి: మండలం పైనం పాడు పంచాయతీ పైనంపాడు గ్రామంలో కాఫీ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆల్ ఇండియా కాఫీ రైతు సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నబాబు డిమాండ్ చేశారు. ఐటీడీఏ పరిధిలో కాఫీ రైతులకు బకాయి డబ్బులు 60 కోట్లు డబ్బులు తక్షణమే కాఫీ రైతులకు డబ్బులు ఖాతాలకు జమ చేయాలన్నారు. గిరిజన సంఘం మండల అధ్యక్షులు శివేరి కొండలరావు మాట్లా దుతూ కాఫీ పండుని కిలో 100 రూపాయలకు కొనాలని అన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు బంగారమ్మ, నిలన్న, కామేశ్వరరావు, ప్రాసాద్ రామన్న మూర్తి తదితరులు పాల్గొన్నారు.

గొన్న కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు



విశాలాంధ్ర - పరవాడ: గొన్న కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ వినోద కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో విద్యార్థు లందరూ ఆనంద ఉత్సాహాలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ గొన్న హేమచంద్ మాట్లాడుతూ విధ్యార్థులు అందరూ కలసి మెలసి ఆనందంగా వుండాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పిఎస్ఎన్ మూర్తి, విభాగ అధిపతులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కాంతులతో వి.ఎం.ఆర్.డి.ఏ హెల్త్ ఏరినా

విశాలాంధ్ర - విశాఖ : వి.ఎం.ఆర్.డి.ఏ. హెల్త్ ఎరినాలో సుమారు 7.10 లక్షల రూపాయలతో విద్యుత్ దీపాలను ఆధునీకరించామని చీఫ్ ఇంజనీర్ శ్రీ పి. శివ ప్రసాద రాజు తెలిపారు. తెలిపారు. నిమిత్తము అక్టోబర్ నెలలో టెండర్ పిలిచి, పనులను త్వరతగతిన పూర్తి చేస్తామన్నారు. అంతే కాకుండా 25 వాట్స్, 45 వాట్స్ బల్బులు, 105, 120 వాట్స్, 200 వాట్స్ ఎల్ఇడి బల్బులను అమర్చడం జరిగిందని తెలిపారు. విద్యుత్ ఆదా కొరకు సెన్సార్ ప్యానెల్ బోర్డులను అమర్చడం జరిగిందని తెలిపారు.

ముగ్గురు కోడిపందేల రాయుళ్లు అరెస్టు



విశాలాంధ్ర - కొయ్యూరు: కోడిపందేల శిబిరంపై దాడి చేసి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడంతో పాటు 310 రూపాయల నగదు నాలుగు కోళ్లను స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసినట్లు మంప ఎస్సై లోకేష్ కుమార్ తెలిపారు. మండలంలోని బూదరాళ్ల పంచాయతీ గరిమండ శివారు లో కోడిపందాలు నిర్వహిస్తున్నారన్న సమాచారంతో తన సిబ్బందితో దాడి చేసి ముగ్గురు నిందితులను అదుపులోనికి తీసుకు న్నామన్నారు. గంజాయి నాటు సారా వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ మత్తుకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని హితబోధ చేశారు.

గిరిబాబుకు ఎస్సై ఆర్థిక సాయం

విశాలాంధ్ర - జీకే వీధి: జీకేవీధి మండలం మొండిగెడ్డ గ్రామా పంచాయతీ తోటలగొంది గ్రామానికి చెందిన కందుల గిరిబాబు చెవిటి మూగ ఉన్న బధిర క్రీడా పోటీలలో రాష్ట్రస్థాయి పోటీలకు వాలీబాల్ విజేత, డిస్క్ త్రో విజేత, షాట్ ఫుట్ తృతీయ విజేత గెలిచి, రెండవ జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఇండోర్ మధ్యప్రదేశ్ జరిగే జాతీయ స్థాయి పోటీలకు తన వంతు సహాయంగా జీకేవీధి ఎస్సై అప్పలసూరి కొంత నగదును ఆర్థిక సహాయం అందించారు.